


కె. రాంమోహన్‌రాజు

అది భూలోకనరకం, అంటే మెటర్నిటీ హాస్పి టల్, ఇలాంటి హాస్పిటల్ ఈ భూప్రపంచంలో మరెక్కడా లేవని కళ్లుమూసుకుని ఎంతకైనా పందెం కాయవచ్చు. దాన్లో నిన్నటిదాకా కుక్కివో, బొక్కివో మంచాలుండేవి అవి పూర్తిగా పనికి రావని ఈ మధ్యనే తీసేశారు పెచ్చులూడి పోయిన గచ్చు మీద పరుపులు వేసి రోగుల్ని అందులో పడుకో బెట్టారు. ఆ పరుపుల్లోంచి నల్ల రంగుకి తిరిగిన కొబ్బరి పీచు వేలాడుతోంది. పరుపుల చుట్టూ చీమల బార్లు. ఆ పడకల మీద రోగులకన్నా శవాల్నే పడుకో బెట్టారనడం అతిశయోక్తి కాదు. ఇలాంటి వార్డులోకి రోజూ పొద్దున్న ఓలాపు పాటి డాక్టరు ఐదారుగురు మెడికల్ స్టూడెంట్లతో రంగ ప్రవేశం చేస్తుంది. ఆమె ఒక్కో శవాన్నీ, అంటే రోగిని పలకరిస్తూ వారి రోగ వివరాలు చెప్తుంటే కాబోయే డాక్టర్లు ముక్కులు మూసుకుంటూ, కొందొకచో కళ్లు కూడా మూసుకుంటూ ఆమె మాటల్ని రాసుకుంటుంటారు.

ఆ హాస్పిటల్లో ఆ వేళ జాయిన యిన ఈశ్వరికి గుండె నిండా భయం పేరుకు పోయింది. ఈ ఆస్పత్రిలో చేరకపోయినా బాగుండేదేమో అనుకుంది చాలాసార్లు, వార్డు నిండా పురిటి వాసనా రొచ్చు వాసనా నిండి వుంది- పైన తిరిగే ఫాన్లు అసలు మ్యూజియంలో పెట్టాల్సినవి ఇక్కడున్నాయి. అవే

# ఖానీఖానీ!

కాలం నాటివో అంతుచిక్కదు సరిగదా బుల్‌డోజర్ చప్పుడు చేస్తూ ఉన్న నిద్రని పాడు చేస్తాయి.

పది గంటల వేళ లావాటి డాక్టరు తన విద్యార్థి బృందంతో వార్డు ప్రవేశం చేసింది. ఆ విద్యార్థులు సన్నని సంపెంగల్లా వుండి అతి సుతారంగా నడుస్తూ అంత కన్నా సుతారంగా నవ్వుతూ నడుస్తున్నారు, డాక్టరు మొహం ఉబ్బుగా వుండి కళ్లు చిన్నగా వున్నాయి, అందుకే ఆమె కళ్లని చికిలించుకుని చూస్తుంది. ఆమెకి అసలు కన్పించదేమోనని చాలా మంది పేషెంట్లకి అనుమానం.

ఈశ్వరి దగ్గరి కొచ్చి "ఎలావుంది?" అంది డాక్టరు. ఎలా వుండటమేమిటి? అసలు తనకేం వైద్యం చేశారని? అనుకుంది ఈశ్వరి. ఆమె జవాబు కెదురు చూడకుండానే డాక్ట కేస్‌షీట్ తీసుకుని "రేపు ఆపరేషనుంది. ఏమీ తినొద్దు పొద్దుణ్ణించీ, అర్థమైందా?" అని తన స్టూడెంట్సుతో "పర్టిక్యులర్లీ డిస్‌కేస్... అంటూ ఏదో చెప్పింది ఓ పావుగంట. ఆ కాబోయే ఆడ డాక్టర్లు చాలా నాజూగ్గా నిలబడి పెన్సిళ్లలాంటి వేళ్లతో నోట్‌బుక్కులో గిలుక్కుంటున్నారు. రాసుకోవడం అయిపోయేక ఈశ్వరి పొట్టని ఒకరి తర్వాత ఒకరు నొక్కేరు. ఈశ్వరికి నొప్పిలేస్తోంది. పరీక్ష చేస్తున్నారేమోనని ఓర్చుకుంది. ఆ స్టూడెంట్సు ఇంగ్లీషులో ఏదో గొణిగితే డాక్టరు ఇంగ్లీషులోనే నవ్వి తెలుగులో మాత్రం "పదండి" అంటూ కదిలింది. ఈశ్వరికేవీఁ అర్థంకాలేదు. ఇంతకీ తనకి ఏమీ చెప్పకుండానే వెళ్ళిపోతున్నారేం? ఇంకో అరగంట దాకా డాక్టర్ స్టూడెంట్సుతో కలిసి పిల్లల కోడిలా "రౌండ్స్" చేసుకుని వెళ్ళిపోయింది. ఇక మళ్ళీ రేపు పది గంటలగ్గాని రావడం జరగదు ఈశ్వరి నిట్టూర్చింది. మధ్యాహ్నం తల్లి వొచ్చినప్పుడు అడిగింది "డాక్టరేమన్నా చెప్పిందా?"

"అసలు కలవనిదే! ఐనా రేపు ఆపరేషన్ చేస్తానందిగా!"

"అవున్లే" అంటూ ఈశ్వరి కళ్లు మూసుకుంది.

ఈశ్వరికి ఆపరేషన్ జరిగి రెండు రోజులైంది. శిశువు ముద్దొచ్చేటట్టు వున్నాడు. వాణ్ణి చూస్తూ పడుకుంది ఈశ్వరి. రెండు రోజులుగా పాలు మాత్రమే తీసుకుంటున్నందుచేత నీరసంగా వుంది-ఆకలిగాకూడా వుంది.

"అమ్మా! ఆకలిగా వుందే! కొంచెం అన్నం తింటాను" అంది తల్లితో. తల్లికి అన్నం తినిపించాలో వద్దో తెలీలేదు. వార్డులో ఉండాల్సిన నర్సు అక్కడ లేదు. పన్నెండవుతోంది-

"డాక్టరు నడిగొస్తాను మరి!" అంటూ తల్లి లేచింది-ఆలావుపాటి డాక్టర్ గదిలో ఇంకో లావుపాటి ఆమెతో మాట్లాడుతోంది. డాక్టర్ తెల్లగా వుంటే ఇంకో ఆమె నల్లగా వుంది-నల్లని మెడలో నగలు వేలాడుతున్నాయి-ఆమె గర్భిణీ కాబోలు పొట్ట ఎత్తుగా వుంది. డాక్టరు ఈశ్వరి తల్లిని చూడనట్టే మాట్లాడ్తోంది. చాలా సేపున్నించుని ఈశ్వరి తల్లి "అమ్మా! మా అమ్మాయికి అన్నం పెట్టొచ్చా?" అనడిగింది బెరుగ్గా. డాక్టరు ఆమె కేసి చూడకుండానే "అన్నానికేం? తినిపించు" అని చెయ్యూడించింది ఇక వెళ్లమని.

అన్నం తిన్న నాలుగ్గంటల తర్వాత ఈశ్వరి కడుపులో నొప్పి బయల్దేరింది-రాను రానూ అది ఎక్కువై పోయింది. మర్నాడు డాక్టర్ రౌండ్స్ కొచ్చేటప్పటికి ఈశ్వరికి ఎగ పోత ప్రారంభమైంది.

"ఏమిటి? ఏమైంది?" డాక్టర్ గొంతు నింపాదిగా మోగింది. స్టూడెంట్సు ఈశ్వరి చుట్టూ మూగారు.

"ఏమో తెలీదమ్మా! నిన్న మీరన్నం పెట్టమంటే పెట్టాను, అది తిన్నప్పటినుంచీ నొప్పి దమ్మూ మొదలయాయి," ఈశ్వరి తల్లి అంది. "వ్హాట్ నేనన్నం పెట్టమన్నానా? ఇంకానయం ఎవర్తో నైనా అనేవు" అంటూ డాక్టర్ "సిస్టర్" అని కేకేసింది-సిస్టర్ పరిగెత్తుకుంటూ వచ్చింది- "ఈమెని ఎమర్జెన్సీ వార్డులోకి తీసుకుపద!"

ఎమర్జెన్సీ వార్డ్‌లో ఎర్రలైటు వెలుగుతోంది. బెడ్‌మీద ఈశ్వరికి ఎగపోత. ఆమె తల్లిని అక్కడ వుండనీయకుండా తరిమేశారు. ఈశ్వరికి దాహం వేస్తోంది. నర్సుని అడిగితే ఇవ్వదు. డాక్టర్ హడావిడిగా తిరుగుతోంది. ఈశ్వరికి యమయాతనగా వుంది. ఓ గ్లాసు నీళ్ళు తాగితే బాగుణ్ను, బాబు ఏమైనాడో—ఏడుస్తున్నాడేమో! ఓ పది నిమిషాల తర్వాత ఎర్రగా వున్న బట్టతలాయన వచ్చాడు. ఆమెని చూసి "ఆపరేషన్‌కి అరేంజి చేయండి" అన్నాడు. ఈశ్వరికి అయోమయంగా వుంది. కడుపులో ఏదో మెలిక తిరుగుతోంది- ఆ బాధకి నరాలు నొప్పిగా కదులుతున్నాయి, ఏమిటిది? కడుపులో అంతనొప్పి ఎగపోత ఊపిరాడనివ్వడంలేదు. అంతా రొచ్చువాసన—తల గిర గిరా తిరుగుతోంది గుమ్మడిపండులాంటి తల వొంచి డాక్టరు చూస్తోంది. తన కడుపులో ఏదో మెలి తిరుగుతోంది మెలిక... మెలిక...మె...లి.......క.......ఇప్పుడు ఈశ్వరి చచ్చిపోయింది-


## రూ. 7,000 ల విలువచేసే బహుమతులు గెలవండి.

62 మొత్తం గల నమూనా: (ఎంట్రీ ఫీజు లేదు.)

| | | | |
|---|---|---|---|
| 21 | 10 | 9 | 22 |
| 15 | 16 | 19 | 12 |
| 18 | 13 | 14 | 17 |
| 8 | 23 | 20 | 11 |

మొదటి బహుమతి : ఉచితంగా 7 రోజులు నేపాల్ (ఖాట్మాండు) యాత్ర. లేదా 3,500-లు నగదు. కన్సొలేషన్ బహుమతులు : జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్లు, లేదా అమెరికన్ డిజైన్‌గల చీరెలు. అమ్మకం ధరకు.

పైన చూపిన విధంగా ఒక తెల్ల కాగితంపై 16 గళ్ళను గీసి వాటిని 9 నుండి 24 వరకూ అంకెల నుపయోగిస్తూ, ఎటు వైపు నుంచి కూడినా మొత్తం 66 వచ్చేలా నింపండి. మాకు చేరిన సమాధానాలన్నిటిలోకెల్ల ప్రత్యేకత కలిగిన దానికి మొదటి బహుమతి, మిగిలిన వాటికి కన్సొలేషన్ బహుమతిని ఇస్తాము. పోస్టేజి ప్యాకింగ్ ఖర్చుల నిమిత్తం డబ్బు పంపేందుకువీలుగా విజేతలకు ఫలితాలను ముందుగా తెలియ చెయ్యడం జరుగుతుంది. ఫలితాలు తెలిపే లేఖలో పేర్కొన్న విధంగానే బహుమతుల పంపకం జరుగుతుంది. ఒక కుటుంబం నుండి ఒక ఎంట్రీ మాత్రమే స్వీకరిస్తాం. ఈ ప్రకటన తేదీ నుండి 30 రోజుల లోపల మాకు ఎంట్రీలు చేరాలి. అన్ని విషయాలలోను ప్రమోటర్లదే తుది నిర్ణయం.

**WINGS TEXTILES (WPM)**
16 Shastri Park, DELHI-11005